# బాంధవ్యం

## రంగధామ్



మనిషి ఎప్పుడైనా వంటరిగా కూర్చొని ఆలోచిస్తే, విధిగా జ్ఞాపకం వచ్చే విషయాలలో అతని బాల్యం ఒకటి ఈ దశలో మానవుడు తన సన్నిహితుల ప్రేమను తప్పక చవి చూస్తాడు అందువల్ల ఆ ప్రేమ, అతని లేత హృదయంలో ఒక చెరగరాని ముద్ర వేస్తుంది

నాకు ఎప్పటికీ మరుపురాని వ్యక్తి మా అమ్మమ్మ నా చిన్నప్పుడు, ఆవిడ ప్రక్కను పడుకొని కథలు చెప్పమని వేధించేవాణ్ణి. అప్పుడు నాకు ఆరేళ్ళు. ఆ రోజులు నా కింకా జ్ఞాపకమున్నాయి కాశీ మజిలీ కథలు, భారత భాగవతాలూ, విక్రమార్కుడి కథలూ ఇంకా ఎన్నో ఓపికగా చెప్పేది నేనంటే ఆవిడకి చాలా ప్రీతి. రాత్రిళ్ళు ఏవో ఫలహారాలు చేసుకుని, నాకు విధిగా పెట్టేది ఆవిడ రాత్రిపూట భోజనం చెయ్యదు, అందుకని గోధుమరొట్టె, మినపరొట్టె, అట్లూ, చేగోడీలూ, మొదలైన ఫలహారాలు చేసుకునేది. అమ్మమ్మ చేతిలో అమృతం ఉందేమో ననిపిం

చేది అవి తింటూంటే ఇవి కాక రాత్రి కథ చెప్పడం అయ్యాక నా చేతిలో ఒక కోవా బిళ్ల పెట్టేది నా కొకసారి జబ్బుచేస్తే, రాత్రింబగళ్లు మేల్కొని సేవ చేసింది ఆ సేవ నా జన్మలో మరిచిపోను వాత్సల్యం ముద్దగట్టి పోతపోసిన మూర్తి ఆమె

అమ్మమ్మంటే మా అమ్మగారి కన్నతల్లికాదు మా అమ్మకు వరసకు పెత్తల్లి అవుతుంది ఆమెకు పిల్లలు లేరు కొద్దిగా స్థితిమంతురాలు బంధువులంటే తగని అభిమానం మా అమ్మగారి అమ్మగారి నావిడ పెంచింది ఆ మమకారంచేత ఆవిడ సంతానం ఐయిదుగురు ఆడపిల్లలూ, నలుగురు మగపిల్లలు కూడా ఆమెచేత పెంచబడ్డారు వీళ్లందరి ళ్లళ్లూ చేయించింది ఇవికాక బంధువులవి, కాస్త తక్కువ స్థితిలో ఉన్నవాళ్ల పిల్లలివి సుమారు పాతిక మంది పెళ్లిళ్లు తన ఖర్చుతో చేయించింది ఎన్ని పురుళ్లు పోసిందో లెక్కలేదు ఆమెక వైద్యం తెలును, జ్యోతిషం వచ్చు వ్యవహారాః చేయించగలదు ఆమె పేరు గంగమ్మ ఆ చుట్ట పక్కల ఎవరింట్లో ఏ కార్యం వచ్చినా గంగమ్మగా రుండి జరిపించాలిసిందే ఆవిడ మాటలలో ఏదో తీపి ఉండేది ఎలాటివారైనా ఆమెతో మాట్లాడాక, ఆమె చాలా విశిష్టమైన వ్యక్తి అని అనుకునేవారు ఆమె వలన ఉపకారం పొందనివార ఆ వూర్లో లేరేమో ననిపించేది

ఆవిడది రాజమండ్రీ వద్ద రంగాపురం అని ఒక చిన్న పల్లెటూరు వేసవికాలపు సెలవలికి, మేమావూరు వెళ్తుండేవాళ్లం నాకు కొంత జ్ఞానం వచ్చి ధర్మఫారం, ఫోర్తుఫారం చదివే రోజుల్లో, అమ్మమ్మ మమ్మల్నెంత అభిమానంగా చూసేదో నా కిప్పటికీ జ్ఞాకపం వస్తూఉంటుంది చిన్న ముంతలో, మీగడతో కూడిన పెరుగు, ప్రత్యేకం నాకోసం తోడుబెట్టినది అన్నంలో వేసేది మామిడిపళ్లూ, పలహారాలూ చెప్పనే అక్కరలేదు ప్రతి ఏడూ విధిగా నాలుగైదు జతల కొత్త బట్టలు కుట్టించేది ఇలా నా కొక్కడికే కాదని, కొంచెం హెచ్చు తగ్గుగా బంధువుల పిల్ల లందరికీ చేసేదని తరువాత తరువాత తెలుసుకున్నాను ఆమెకు బంధువులంటే విపరీతమైన ప్రీతి ఆమె ఒక్కర్తె కాదు, మా బంధువులలో ఇంకా కొంద రున్నారు వారు, చుట్టాలు తమ యింటికి వచ్చారంటే, ఎంత మర్యాద చేసేవారో చెప్పలేం

వారంతా ఆ తరంవారు తరతరాలుగా తరగని ఆస్తుల్ని తమ బంధువుల్నాదరించడంలో పోటీలు పడి తగలేసుకుని తిరిపె మెత్తుకునే స్థితికి వచ్చిన వారున్నారు లోకం దృష్టిలో వారు, కేవలం అప్రయోజకులుగా కన్పించవచ్చు కాని భర్తృహరి ఇలాంటివాళ్లని సజ్జనుల లిస్టులో చేర్చి తీరుతాడు

ప్రస్తుత తరంవాళ్లు మట్టుకు భర్తృహరి వద్ద, మంచి సర్టిఫికెట్టు సంపాదించడానికి అంత తాపత్రయు పడరు ఎందుకంటే, ఈ రోజుల్లో ఎవడి మట్టుకు వాడే అతి కష్టంమీద జీవన యాత్ర గడుపుతూంటే, ఒకరిని ఆదరించి పోషించడం వాడి కెలా సాధ్యమవుతుంది! అప్పటిలా చవక రోజులు కావాయే, అప్పటి అభిమానా లెలా వస్తాయి ? ఇప్పుడు బంధువులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదనుకునే రోజులు వచ్చాయి అయినా ఎంత తప్పించుకుందామన్నా, ఎప్పుడో ఒకప్పుడు బంధువులు వచ్చి, కాస్త తిన్నగా నడుస్తున్న జీవనరథాన్ని గతుకుల బాటల్లోకి తోసేసి చక్కా పోతుంటారు

బంధుత్వం అనేది ఒక హక్కుగా భావించి, తమ బంధువుడైనవాడు తమకు అన్నివిధాలా సాయం సాయంచేసి తీరాలని భావించే మనస్తత్వం, బంధువులలో నూటికి తొంభైమందికి ఉంటుంది అందుకని బంధురీత్యా వాళ్లు కొన్ని కోరికల్ని కోరుతుంటారు మనలో ఏమాత్రము మెత్తని మనస్సు కన్పించినా, అవి మన తాహతుకు మించినవైనా సరే మనం నెరవేర్చి తీరవలసిందే

గిరిజ విషయం సరిగ్గా అలాగే జరిగింది ఆమె నాకు వరసకు చెల్లె లవుతుంది కొద్దిగా దూరవు చుట్టరికం అయినా దాని వివాహ బాధ్యత నామీద పడింది. కారణ మేమంటే, వాళ్ల వాళ్లు కొంతవరకరికంలో ఉన్నారనే చెప్పాలి. నా పరిస్థితి కాస్త పైపైన మెరుగుగా కన్పించడం కూడా తోడయింది

"ఒరేయ్ రామం, గిరిజ బాధ్యత పూర్తిగా నామీద వదిలేస్తున్నాంరా అది నీ చెల్లెలు నువ్వా పట్నంలో రెండొందలు సంపాదించుకుంటున్నావు, మహరాజులా ! నువ్వు తల్చుకుంటే ఇట్టే సంబంధం కుదిరిపోతుంది కానీ నువ్వు వెయ్యి వ్యాపకాల మనిషివి గుండెలు మీద కుంపటిలా ఉంటేనే గాని నీకేమీ జ్ఞాపకం ఉండదు అందుకని దాన్ని నీ దగ్గరే ఉంచిపోతున్నాను కోడలు కూడా ఉంచమని అంటోంది" అని మా పెత్తల్లి, గిరిజ తల్లి, నాతో చెప్పింది

ఆవిడ మాట లన్నింటికీ కొద్దిగా వ్యాఖ్యానం, వివరణా అవుసరం నేను, సువశారు ఏడెనిమిదేళ్ల నుండీ, విశాఖపట్నంలో షిప్‌యార్డులో పని చేస్తున్నాను మా తలితండ్రులకు నే నొక్కణ్ణే సంతానం నాకు అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్లూ ఎవరూ లేరు పైగా మా నాన్నగారు మా స్వగ్రామమైన నూజివీడులో మా తల్లిగారితో సహా ఉండడంవల్ల ఇక్కడ విశాఖపట్టణంలో, నేనూ మా శ్రీమతీ మాత్రమే ఉంటున్నాం మా ఇంట్లో మూడో మెంబరు, ఇన్నేళ్లబట్టీ కూడా ప్రవేశించలేదు

ఎప్పుడోగాని సాధారణంగా మా యింటికి బంధువు లొచ్చేవారు కాదు ఈ వూర్లోనే గిరిజ అక్క శారద ఉంది శారద భర్తకు ప్లీడరు గుమాస్తా పని శారద ఆయన మూడో భార్య శారద తలిదండ్రులకు, నలుగురు ఆడపిల్లలూ, ముగ్గురు మగపిల్లలూ, పెద్దవాడు సరిగా చదువబ్బక రోడ్డు గుమాస్తా పనిచేస్తూ నెలకు అరవై రూపాయలు తెస్తున్నాడు శ్రీకాకుళం దగ్గర ఒక పల్లెటూరులో ఆ కుటుంబాని కదే ఆధారం శారదకు ఇరవైయేళ్లు వచ్చాక, కట్నాలు పోసి మంచి సంబంధాలు తేలేక, ఎలాగో ఒకలాగ పెళ్ల యిందనిపిస్తే చాలునని, విశాఖపట్నంలో సుమారు నలభై అయిదేళ్లు వయసు గలిగి, అంతకుముందు రెండు వివాహాలై కళత్రద్వయాన్ని కోల్పోయి, ఆరుగురు సంతానం కలిగిన గోపాలరావుగారి కిచ్చి పెళ్లి చేశారు. గోపాలరావుగా రిల్లు మేమున్న వీధిలోనే. అందువల్ల శారదకూ మా ఆవిడకూ పరిచయం వృద్ధయి, అదివరకు మాలో మాకు రాకపోక లెక్కువ లేకపోయినా, క్రమంగా అవి ఎక్కువయ్యాయి

అప్పటికి శారదకు పెళ్లయి నాలుగేళ్లయింది. గిరిజకు పదహారేళ్లు దాటడంవల్ల, దాని పెళ్లి గురించి వాళ్ల వాళ్లు తొందరపడ నారంభించారు. ఆ సందర్భంలో మా పెత్తల్లి, శారద వద్దకు రావడం, క్రమంగా మా ఆవిడతో పెళ్లి విషయాలు మాట్లాడడం మొదలెట్టి చివరకు మామీద కొంత బాధ్యత నుంచింది

విశాఖపట్టణంలోనే ఒక సంబంధం గురించి వాళ్లు ప్రయత్నించారు పిల్లవాడు ఇంటర్ తప్పాడు రైల్వేలో గుమాస్తాగా చేరాడు అతనికి గిరిజ నచ్చింది కాని వాళ్ల వాళ్లకి మూడువేల కట్నం కావాల్ట అదివ్వలేక మా పెత్తల్లి ఆ సంబంధం వదులుకుంది రైల్వేలో నూరు రూపాయలు తెచ్చుకుంటున్నాడు, పాతికేళ్ల లోపువాడు, గిరిజ కీడైనవాడు ఈ సంబంధం కుదిరితే ఎంతో బాగుండు ననుకొంది మా పెత్తల్లి, కానీ ఏం లాభం ! మూడువేలు కట్నం ఎక్కడనుంచి తేగలరు. అధమం మూడు వందలైనా ఇవ్వగల పరిస్థితిలో లేరు మనసులో ఆవిడ ఎంతో కొట్టుకుపోయింది. క్రియ చెయ్యలేనప్పుడు అది తీరని బాదే ఆవిడ బాధ చూసి కొంత సానుభూతి చూపించింది. మా శ్రీమతి "పోన్లే అత్తయ్యా ఈ సంబంధం తప్పిపోయిందని విచారించకండి మరోదానికోసం ప్రయత్నిద్దాం అందరూ కట్నాల పట్టింపుతో కూచోరు పిల్ల చక్కనిది దాని చక్కదనం నచ్చిన వాళ్లెవరో దాన్ని చేసుకుంటారు నేను కూడా ఆ దృష్టిలోనే ఉండి వాకబు చేస్తాను" అంది


దానికి మా పెత్తల్లి "నిజమే కమలా నే నన కూడదు గాని, గిరిజ చాలా చక్కని పిల్ల. చిన్నప్పుడు దా న్నందరూ అప్సరస అనేవారు ఈ వయసులో సరియైన పోషణలేక పిల్ల అలా ఎండిపోయింది మా యింట్లో దానికేం పోషణ ఉంటుంది చెప్పు శుభ్రమైన నెయ్యి లేదు పాలూ, పెరుగూ అసలే లేవు ఒక ఏడాది మీ యింట్లో ఉందంటే ఎంత బాగానైనా తయారవుతుంది పోనీ నీకు సాయంగా ఉంటుంది వాట్రోజులు మీ యింట్లో ఉంచుకోకూడదుటే ?" అని నోరు విడిచి అడిగింది


"అయ్యో ! తప్పకుండాను "

"గిరిజ పెళ్లి మీ చేతుల మీదుగా జరగాలని నా కోరిక. నీ మనస్సు చాలా మంచిదమ్మా చిన్నపిల్లవైనా నీకున్న బుద్ధి ఎవరికీ లేదు గిరిజ నీ పిల్లే ననుకో దాని మంచి చెడ్డలు ఇహ మీవే" అని మా పెత్తల్లి, మా కమల మనస్సుకు బాగా పొగిడి, గిరిజ మా యింట్లో ఉండడానికి ఏర్పాటు చేసింది

సహజంగా స్త్రీ హృదయంలో, వేరొక స్త్రీ వివాహ విషయంలో బాధపడుతూవుంటే చూడలేకపోవడం వలననో, లేక అంతగా నోరు విడిచి అడిగిన మా పెత్తల్లి మాటలు తోసివేయలేకనో, తను ఒకరి జీవితాన్ని సరిదిద్దా ననిపించుకోవడంలో ఉండే గొప్పతనంయందు వాంఛ వలననో మా

44 వ పేజీ చూడండి




# బాంధవ్యం

13 వ పేజీ తరువాయి

శ్రీమతి గిరిజను మా యింట్లో ఉండనీయడానికి ఒప్పుకుంది.

నేను కొంచెం విముఖత చూపించబోతే, నాతో చాలా గట్టిగా వాదించి నన్ను కూడా ఒప్పించింది. ఆవిడ చెప్పిన మాట లేమిటంటే, గిరిజ విషయంలో నాకు తనకు కూడా చాలా బాధ్యత ఉందట బంధువులకు చేసిన మేలే మేలట! అందులో మన చేతిమీదుగా ఒక పెళ్లి జరిపించామంటే ఎంతో పుణ్యంట ఈలాటి విషయాలు ఎన్నో చెప్పి చివరికి నాచేత 'తప్పకుండా మనం గిరిజ బాధ్యత వహిద్దాం' అనిపింపజేసింది

నాకు కూడా మా ఆవిడ చెప్పిన మాటలు సబబుగానే కన్పించాయి మా అమ్మమ్మ జ్ఞాపకం వచ్చింది ఆవిడ బంధువులంటే ఎంత ప్రేమ చూపించేది! ఎంతమంది చుట్టాల అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయించింది! అస లిటువంటి పరిస్థితుల్లో ఆవిడ ఉంటే వెంటనే గిరిజ భారం తను వహించేది. లోకంలో చివరికి మిగిలేది మనిషి చేసే మంచే కదా! అమ్మమ్మ చనిపోయినా ఎంతమంది ఆవిడ చేసిన మేలును తల్చుకుంటున్నారు! నిజంగా మా ఆవిడ మంచిపని చేసిందనిపించింది

గిరిజ మా యింటికి వచ్చిన దగ్గర్నుంచీ నాకూ కొంత కాలక్షేపం అవటం ప్రారంభించింది నాకు ఎవ్వరూ స్వంత చెల్లెళ్లు లేకపోవటంవల్ల అది 'అన్నయ్యా!' 'అన్నయ్యా!' అని నన్ను పిలుస్తూంటే ఎంతో ముచ్చటనిపించింది అది పల్లెటూరులో పుట్టి పెరగటంవల్ల, చాలా అమాయకంగా ఉన్నా, దాని తెలివితేటలవల్ల క్రమంగా అన్నీ తెలుసుకో నారంభించింది సినిమాలూ, పత్రికలూ చుట్టూ ఉన్న వాతావరణం ఆరు నెలలలో దానిని పూర్తిగా మార్చేశాయి దానిలో పరనాశక్తి హెచ్చుగా ఉండటంవల్ల, పుస్తకాలు చదవడం నేర్చుకుంది నేను దాని వ్రాత విషయంలో శ్రద్ధ వహించాను మా ఆవిడ, దానికి కుట్లూ, అల్లికలూ నేర్పసాగింది పట్నంలో ఉండడంవల్లనో, పౌడర్లు పయోగించడం అబ్బింది చీరకట్టులోనూ, జడ వేసుకోవటంలోనూ ప్రస్తుత ఫాషన్లు పట్టుబడ్డాయి. మొదట్లో అది మా యింటికి వచ్చినప్పుడు పొట్టి నేత చీరలు కట్టుకుని, గట్టిగా జడ వేసుకుని పల్లెటూరుతనాన్ని చాటుతూండేది అలాటిది వదులుగా 'జడ వేసుకోవడం, పొట్ట కొంచెం కన్పించేటట్లు అందంగా కుచ్చెళ్లు పెట్టి చీర కట్టుకోవడం, నైలాన్లూ, జార్జిట్‌లు వాడడం నేర్చుకుంది సన్నగా, పొడుగ్గా ఉండి, మంచి ఛాయా, తీరైన మొహం కలదీ కాబట్టి, కట్టూ బొట్టూ బాగుండేసరికి అందంగా తయారైంది.

సినిమాపాటలంటే దానికి తగని పిచ్చి. దాని గొంతుక సన్నంగా ఉండి, పాడుతుంటే చాలా బాగుండేది. ఇరుగు పొరుగు ఇళ్లల్లోని అమ్మాయిలతో దానికి బాగా పరిచయం అయింది అప్పుడప్పుడు వాళ్లతో కలిసి సినిమాలకు వెళ్తూండేది.

ఒక సంవత్సరం దాటి రెండో సంవత్సరం ప్రవేశించింది. గిరిజ మా యింటికి వచ్చి అప్పటికి

తెను తెలుసుకున్న దేమంటే ఈ రోజులలో ఆడ పిల్ల పెళ్ళి చెయ్యడం చాలా కష్టం.—అవి. గిరిజకు తగిన వరుడు—అంటే కాస్త చూడ చక్కనివాడు, అధమం బి. ఏ. పాసయి ఉద్యోగం చేస్తున్న పాతికేళ్ళలోపు యువకుడు—చాలా కట్నం పోస్తేనే గాని దొరకడు. ఏవో కొన్ని బీద సంబంధాలూ, చదువులేనివాళ్ళవీ చూశాం కాని అవి మాకు నచ్చలేదు. నేను వాకబుచేసిన అరడజను సంబంధాలలో ఒకగో పొసగలేదు. చివరకు దీనిని కూడా ఏ ముసలాడికో అంటగట్టాలేమో నని భయపడ్డాను. వాళ్ళక్కకు మల్లేనే దీనిని రెండో పెళ్ళి వాడికి, వయస్సు ముదిరిన వాడికి ఇవ్వక తప్పదేమో ననిపించింది.

ఇలా నేను మధనపడుతున్న సమయంలో, మా శ్రీమతి ఒకనాటి రాత్రి ఒక వింత వార్త నా చెవిని వేసింది. ఆ వార్త చెప్పడంలో ఆమె చాలా నేర్పు చూపించింది. ముందు ప్రస్తుత సినిమాలూ, పత్రికలూ, వీటికి వయసులో ఉన్న యువతీ యువకులపై ఉన్న ప్రభావం గురించి సంభాషణ ప్రారంభించింది ప్రేమ వివాహాలపై నా అభిప్రాయా లడిగింది. కట్నాల సమస్య ఎంత గడ్డుగా ఉందో విమర్శించింది. ఆ సమస్యా పరిష్కారానికి యువతీ యువకులే పూనుకోవాలని హెచ్చరించింది. ఒక వయసులో ఉన్న యువకుడూ, యువతీ ప్రేమించుకోవడం తప్పా ? అని అడిగింది నేను, తప్పు కాదన్నాను. అయితే ఆ విషయం తెలిసిన పెద్దవాళ్ళు వాళ్ళిద్దరికీ పెళ్ళి చెయ్యాలి కదా—అంది అవునన్నాను నేను ఆవిడ ఎందుకీ విషయాలన్నీ మాట్లాడుతోందో తెలియక అంతతో వూరుకోక, "అందరూ కబుర్లు చెప్పేవారే కాని, క్రియ చెయ్యాల్సి వచ్చేటప్పుడు వెనుకంజ వేస్తారు మీ మట్టుకు మీరు క్రియ చెయ్యగలరా ?" అని అడిగింది.

ఆవిడ అలా అడిగేసరికి నాకు చాలా చిన్నతనం వేసింది మా వివాహానికి పూర్వం, ఆవిడను ప్రేమించి, పెద్దవాళ్ళ నెదురించి, కట్నం పుచ్చుకోకుండా పెళ్ళి చేసుకుంటానని పట్టుబట్టనందుకు వన్నిప్పుడు ఎత్తిపొడుస్తోం దనుకుని "నా కసలు విన్ను ప్రేమించడానికి అవకాశం దొరికితేగా. అప్పటికీ పెళ్ళిచూపుల్లో మన కళ్ళు రెండూ ..." అనబోతూంటే ఆవిడ అడ్డువచ్చి, "చాల్లెండి, నే నన్నది మన విషయం కాదు, గిరిజ విషయం" అంది.

"గిరిజ విషయమా ?" అన్నాను ఆశ్చర్యపోతూ ఆవిడ అవునంది నాకు అనుమానంవేసి "గిరిజ ఎవర్నయినా ప్రేమించిందా ?" అనడిగాను మాఆవిడ తలూపింది.

ఎవరికైనా, ఎవరినైనా ప్రేమించడానికి అర్హత లేదని నే ననను, కాని గిరిజ, ఎవరో కుర్రాణ్ణి ప్రేమిస్తే ఆ సమస్య పరిష్కరించడం ఎలా ? ఈమె బీదవారి పిల్ల చదువు సంధ్యలు లేనిది. ప్రేమించడం తప్ప మరో క్వాలిఫికేషన్ లేనిదీ. ఏ అబ్బాయైనా ఎలా చేసుకుంటాడు ?

"ఇదిగో ఈ ఉత్తరం చూడండి" అని మా శ్రీమతి నా చేతికి ఒక కాగితం ఇచ్చింది. అది ప్రేమలేఖ. అది పూర్తిగా చదివేసరికి, మా ఎదురింట్లో రూము అద్దెకు తీసుకుని, యూనివర్సిటీలో 'లా' రెండో ఏడు చదువుతున్న ప్రభాకరం. తెలుగు భావ కవిత్వంలో కృష్ణశాస్త్రి, శ్రీ శ్రీ ల మాత్రం తిరిపోయి, బహుశా శతాన్నిబట్టి కట్టి కూడా ఉంటాడనీ, (లేకపోతే ఏ పత్రికలోవో కాపీకొట్టి కూడా ఉండవచ్చు ననుకోండి) మొత్తానికి మా గిరిజను అమాంతంగా, అఖండంగా, అద్భుతంగా ప్రేమించాడని, బోధపడింది.

"మరి గిరిజ ప్రేమలో పడిందన్నావు ?" అని అడిగాను మా ఆవిడని. అపుడు ఆమె చెప్పింది. ఆ లేఖ మూడు రోజుల క్రితం ప్రభాకరం, మా గిరిజ పెరట్లో కూర్చుని చదువుకుంటుంటే ఆమె పాదాలవద్ద విసిరేశాడట. ఆ లేఖ తను చదివి (బహుశా ఆనందించి) గిరిజ మా ఆవిడ కిచ్చిందట. మా ఆవిడ వెంటనే కంగారుపడి, నాతో ఫిర్యాదు చెయ్యక, తీరికగా ఒక పూటంతా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చిందట. ఆ నిర్ణయమేమిటంటే, ప్రభాకరానికి గిరిజ నిచ్చి పెళ్ళి చెయ్యడం, అందుకు గిరిజ అంగీకారం కూడా తీసుకుందట. ఇక మిగిలిందల్లా నన్ను 'టాకిల్' చెయ్యడం ! ఎలా చేసిందో తెలుస్తోందిగా.

నాకు వ్యక్తిగతంగా, ప్రభాకరానికి గిరిజ నివ్వటంలో ఏ అభ్యంతరమూ లేదు. పైగా, ప్రభాకరం అందమైన ఇరవై రెండేళ్ల యువకుడు, లా చదువుతున్నాడు. లక్షాధికారుల బిడ్డ. అతన్ని కలుసుకుని మాట్లాడాను. అతని తలిదండ్రులు ఎన్నో మంచి సంబంధాలు, తెస్తుంటే అవేవీ నచ్చక గిరిజనే పెళ్ళి చేసుకుంటానని పట్టుబట్టాడు.

వెంటనే మా దొడ్డమ్మనీ, మరికొందరు చుట్టాల్నీ పిలిపించి పెళ్ళి ఏర్పాట్లు చేయించాము. మావాళ్ళు పెద్ద ఎత్తులో పెళ్ళి చెయ్యలేరు కాబట్టి 'సింపిల్' గా సింహాచలం కొండమీద పెళ్ళి అయిందనిపించాను. పెళ్ళికొడు తరపు బంధువు లెవరూ రాలేదు. అతని తల్లిదండ్రులు అతనిమీద కోపంకొద్దీ రాలేదుకాని, పెళ్ళయ్యాక భార్యను తీసుకుని వెడ్తే, పిల్లని చూసి ఏమీ అనలేదట. ప్రభాకరం చదువు మానేసి ఉద్యోగ ప్రయత్నం చేసి రెండు నెలలో మంచి ఉద్యోగం కూడా సంపాదించుకున్నాడు. అన్నీ బాగానే జరిగాయనుకున్నాం.

కాని చిన్న గొడవ మాత్రం మిగిలిపోయింది. ఈ పెళ్ళి ఎంత నిరాడంబరంగా జరిపినా నాచేతి చొక దొక అయిదారు వందలు ఖర్చుల నిమిత్తం ఖర్చయ్యాయి మా దొడ్డమ్మ పెళ్ళికొడుక్కి ఏవైనా లాంచనాలు జరిపించాలనీ, అందుకోసం మూడు నాలుగు వందల రూపాయలు అప్పు తన కిమ్మనీ అడిగింది. నేను నా దగ్గర ఆ డబ్బు లేదన్నాను. దాంతో మా దొడ్డమ్మకూ వాళ్ళందరికీ నామీద చాలా కోపం వచ్చింది. రుసరుసలూ, మూతి విరుపులూ, మొహం ముడుచుకోవడాలతో పెళ్ళి ఎలాగో అయిందనిపించి, వెంటనే నూత్న వధూవరులను వాళ్ళ ఊరు తీసుకెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళిన రోజున నాకూ, కమలకూ మనసుకు చాలా కష్టం అనిపించింది.

మేము గిరిజ పెళ్ళి గురించి ఎంత సరదా పడ్డామో తరువాత అంత బాధ పడ్డాం. ఒక్కసారిగా మా దొడ్డమ్మ మామీద 'కోల్డువార్' ప్రకటించేసింది. అదివరకు తరుచూ వాళ్ళ కుటుంబంవారు మా యింటికీ వస్తూ పోతూ ఉండేవారు. అది పూర్తిగా 'బంద్' అయిపోయింది. ఆఖరికీ వూర్లో ఉన్న శారదకూడా మా యింటికీ రావడం మానేసింది. నాకు కొంత


ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!

బాధగా అసహ్యంగా ఉండే
తామర నుంచి
బయటపడండి!



తామర వుండే చోట అమృతాంజన్ వారి డెర్మల్ ఆయింట్‌మెంట్ ని మర్దించి త్వరగా ఉపశమనం పొందండి. తామర భయంకరమైన అంటువ్యాధి. తామర వచ్చినవారు వుపయోగించే దువ్వెన, తుండు గుడ్డ, బట్టలు మొదలైనవి విడిగా వుంచుకోవాలి. ఎక్కడైనా తామర వుందని తోస్తే వెంటనే అమృతాంజన్ వారి డెర్మల్ తైలాన్ని మర్దించండి.
అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ తైలాన్ని పాసిన కాళ్ళకూ, గజ్జి, దురదలకు కూడా వాడవచ్చు



అమృతాంజన్
లిమిటెడ్ వారి
డెర్మల్
ఆయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి 1. కలకత్తా-1. న్యూ ఢిల్లీ-1
JWT/AM/D/2346

**కూడదు. ఈ ఆగస్టు పదిహేను ఈవిధంగా దేశ** చరిత్రలో ఎక్కువ ప్రాధాన్యాన్ని సంపాదించుకుంటోంది

ఇక రాజకీయంగా చూడబోతే ఆనాటి ఆగస్టు ముందున్న అనిశ్చిత వాతావరణమే ఈనాడూ కన్పిస్తోంది. ప్రభుత్వాలు వేసే పన్నులు, ప్రజలు పడే బాధలు అటుంచుతే ఇంకో ఉపద్రవం వచ్చి పడింది. పరిపాలనా వ్యవస్థ సుస్థిరం యింతవరకు కాలేదు. అంటే మనవాళ్ళు పరిపాలనాభారం తీసుకుని పదహారేళ్ళయినా పరిపాలనా యంత్రాంగంలో ఉన్నా అవకతవకలు మాత్రం అట్లాగే ఉండిపోయినాయి దాని మూలాన ఏర్పడ్డ యితరత్రా బాధల మాట చెప్పనే అక్కర్లేదు. ఇప్పుడు ఇంతకీ దేశ మొత్తంమీద ఓ విధమైన సంచలనం ఏర్పడింది ఎక్కడో స్విచ్ నొక్కుతే ఎక్కడో లైటు ఆరిపోయినట్లు, ఢిల్లీలో కాంగ్రెసు కమిటీవారు ఆమోదించిన తీర్మానాల ఫలితంగా రాజధానిలో అలజడి కలవరం, గగుర్పాటు, మనసు స్థిమితం లేకపోవటం ఏర్పడ్డాయి నిన్న మొన్నటిదాకా నిక్కచ్చిగా, నిష్కర్షగా చెపుతూ వస్తున్న ముఖ్యమంత్రి పీఠం కదిలింది ఇంకా నాలుగేళ్ళ వరకు ముఖ్యమంత్రిగానే ప్రజలకు సేవచేద్దా మనుకుంటున్న ఆవేశానికి అవరోధం కలిగింది. ఇక కావలసినంత సందడి రాజధానిలో గగ్గోలు పుట్టిపోతోంది. ఏనోట మాసినా యీ ముక్కే! మరి ఈయన గారు వెళ్ళిపోతే ఎవరొస్తారు! అసలు ఈయన వెళ్ళిపోవటం నగాట ఖాయమేనా? ఈయన వ్యతిరేక గ్రూపులో ముందుకొచ్చి ముఖ్యమంత్రిగా నిలబడే సమర్థుడెవ్వడు? అలాంటప్పుడు ఈయన చెప్పే వ్యక్తే ముఖ్యమంత్రి అయి కూర్చుంటాడుగా! అలాంటప్పుడు ఒరిగి పడేదేముంది! ఇంక మంత్రులకు వూపిరే ఆడటంలేదు ఎవరొస్తే ఏం, మనం మాత్రం ఇక్కడుంటే చాలు, దీనికివ్వాళ్టినుంచి ఏంచెయ్యాలి— ఈ ఆలోచనల్లో నిమగ్ను లవుతున్నారు కొంతమంది పదవులకు కదలిక వచ్చిన తర్వాత పరిపాలన పట్ల ఎవరికి శ్రద్ధ! ముందర మన మంటేగదా, దీని విషయం ఏమిటో

# రాజధాని కబుర్లు

11 వ పేజీ తరువాయి

తేల్చుకున్న తర్వాత, మిగతా విషయాలు చూసుకో వచ్చులే అనే భావం! ఒక్క పెట్టున భారీ ఎత్తున ఇంతటి మార్పు రావటానికి కారణం ఏమిటి? పరిపాలనా యంత్రాంగం కంటె కాంగ్రెసుపార్టీ పటిష్టం కావాలని, అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు తీర్మానించటం. మనకు పదవులిచ్చేది కాంగ్రెసు సంస్థే గదా! మరి యివి శాశ్వతంగా ఉండాలంటే ఆ సంస్థ బలపడాలి అందువలన ముందర ఆ సంస్థ బలపడేటట్లు చూస్తే మిగతావన్నీ వాటంతటవి సర్దుకుపోతాయని! వెనకటికి, కడుపులో నెప్పివస్తే కాళ్ళల్లో మందు వేశాడుట! అట్లా ఉంది యీ పద్ధతి. కొంతమంది రాజకీయ చతురులు ఈ తీర్మానాన్ని శల్యపరీక్ష చేసి, కొన్ని నిర్ణయాలకు వచ్చారు. కాంగ్రెసు సంస్థను ఏదో చెయ్యాలనే ఉద్దేశ్యంతో పెట్టిందికాదు కొంతమంది మంత్రులుచేసే చర్యలపట్ల నెహ్రూకు చాలా అసహ్యం కలిగింది. అయినా బాహాటంగా అనటానికి యిష్టంలేక ఆయన సర్వాధికారాలు చేతిలో పెట్టుకుని, ఒక్కొక్కళ్ళని దిగు దిగు అంటూ నాగస్వరం పలుకుతాడని, కొంతమంది మిత్రులమీద తీవ్రమైన ఆరోపణ లున్నాయి, వీటిని విచారణకు పెడితే గతంలో అయిన అనుభవం దృష్ట్యా రుజువవుతాయనే భయంతో వాళ్ళను పదవుల్లోంచే తీసేస్తే ఈ బెడద ఉండదుకదా అని — ఇట్లా తలోమాటా అనుకుంటున్నారు నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు!

మన ముఖ్యమంత్రిగారు మాత్రం రాజీనామా ఢిల్లీలో యిచ్చేసి చేతులు తుడుచుకుని వచ్చేశారుట! ఆయన ఒకర్ని లెక్కచేసే మనిషి కాదు తన కేది తోస్తే అది చెయ్యటమే ఇది ప్రకాశం గారి శిష్యరికంవలన అబ్బిన పుణ్యమని ఆయన ఆంతరంగికులే అంటూవుంటారు ఆయనే ఒకసారి అన్నారు "ఈ మంత్రిపదవి అనేదే బంతిలాంటిది **ఎంత విసురుగా గిరాటువేసి కొడితే అంత త్వర**గానే మళ్లీ మనదగ్గర కొస్తుంది. అట్లా కాకుండా దానివెంట పడ్డామంటే అసలు మనకు చిక్కదు" అని ఆ దృష్టితోనే ఈసారి బలం కొద్దీ గిరాటు వేసినట్టున్నారు మరి మళ్లీ ఆయనే అనుకున్నట్లు తిరిగి వస్తుందో, లేకపోతే ఈ బలానికి తట్టుకోలేక పగిలి చక్కా పోతుందో చూడాలి. 'క్లీన్ అడ్మినిస్ట్రేషన్' (సక్రమమైన పరిపాలన)కు కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రిని, అదేమిటో ప్రజలకు చూపించకుండానే మధ్యలోనే దిగి రమ్మనటం సంతృప్తికరంగా లేదు పరిపాలనలోంచి బైటకువచ్చి కాంగ్రెసులో చేరమనట మనే పద్ధతే వింతగా ఉంది దీనివలన ఫలితాలు ఏవిధంగా ఉంటాయో, ఇప్పుడే ప్రబలంగా ఉన్న ముఠా రాజకీయాలు, కలతలు ఏవిధంగా పరిణమిస్తాయో వూహించలేకుండా ఉన్నారు హాయిగా ఉన్న ప్రాణాలకు యీసరు తెచ్చి పెట్టారు. కార్లల్లో టాక్సీలలో ఒకటే తిరుగుడు గాంధిభవన్, గ్రీన్‌లాండ్సు ఎం. ఎల్. ఏ క్వార్టర్స్ చుట్టూ

పాపం అల్లూరి సత్యనారాయణరాజుగారిక్కసుస్తి తీవ్రతరమైంది. క్షణంలో మార్పు వచ్చేసి, అందర్నీ ఆందోళన పరిచింది. మంత్రులు, శాసనసభ్యులు, ఉస్మానియా హాస్పటల్‌కు వెళ్ళి చూసి వస్తున్నారు ఆయన అనారోగ్య పరిస్థితి తెలుసుకుని సంజీవయ్యగారు కూడా చూడటానికి కొత్తఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చారు. అందర్నీ గాభరా పెట్టిన ఉద్రిక్తమైన స్థితి తగ్గింది. ఈ పదిహేనవతేదీ ఉదయం డాక్టర్లు చూసి ఫరవాలే దన్నారు ఆంధ్ర రాజకీయాల్లో ఆయన పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదిగా వస్తూ ఉండటంవలన వారి అనారోగ్యం కూడా చాలామందిని నిరుత్సాహ పరచిందనటంలో సందేహం లేదు కాంగ్రెసువారు తెచ్చిపెట్టిన ఈ కొత్త తీర్మానం ఏవిధంగా అమలు అవుతుందో అని రాజధాని ప్రజలు కూడా తహతహతో ఎదురు చూస్తున్నారు

—బి. ఎల్. ఎన్ ★

వూపిరి పీల్చుకున్నట్లయింది ఎందుకంటే అర్ధరాత్రి, అపరరాత్రీ పిల్లా, జెల్లాతో సహా రైలు దిగి తిన్నగా మా యింటికే వచ్చేస్తూండడం, వారం రోజులకీ తక్కువ లేకుండా తిష్ట వేస్తూండడం, దానివల్ల బోలెడు డబ్బు ఖర్చూ, కమలకు శరీర శ్రమా—ఇవన్నీ తప్పాయి.

కానీ కమల మాత్రం అప్పుడప్పుడు ఇతర మధ్యవర్తుల ద్వారా వాళ్ళు మమ్మల్నననే మాటలు వింటూ బాధపడుతూండేది. మాకు మర్యాదా, మంచీ తెలియదనీ, బొత్తిగా మాలో ఉపకార గుణం లేదనీ స్వార్థపరులమనీ, బంధువులకు ఉపకారం చెయ్యడం అంటే మాకు గిట్టదనీ మా దొడ్డమ్మ అందరితోను చెప్పింది. గిరిజ పెళ్ళి, శారద భర్త పూనుకోవడంవల్ల జరిగిందట పైగా నన్ను నమ్ముకోబట్టే, ఆ పెళ్ళి అంత అధ్వాన్నంగా జరిగిందట నేను నమ్మించి మోసం చేసినట్లు కూడా కొందరితో అందట. ఈ మాటలకు కమల బాధపడుతూంటే "ఆ, పోనిద్దూ. ఇందులో మధ్యవర్తుల కల్పనెంతో" అని మా కమలను ఓదార్చాను.

# బాంధవ్యం

సుమారు రెండేళ్ళ తరువాత మా మేనత్త మనుమరాలి పెళ్ళికీ నేను శ్రీకాకుళం వెళ్ళాను కమల నాతో రాలేదు నేను ఒక్కణ్ణే వెళ్ళాను ఈ పెళ్ళికి మా దొడ్డమ్మా వాళ్ళూ తప్పకుండా వస్తారని నాకు తెలుసు అందువల్ల వాళ్ళను కూడా చూడాలని ఉండి వెళ్ళాను. పెళ్ళి రాత్రి ఎనిమిది గంటలకు బస్సులో శ్రీకాకుళం మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకుని, పెళ్ళివారింట్లో భోజనం చేశాను మా మేనత్త బాగా ముసలిది ఆవిడ మేడమీద గదిలో ఉందని తెలిసి, ఆవిణ్ణి పలకరిద్దామని మెట్లు ఎక్కి వెళ్ళాను. గదిలోంచి మాటలు పైకి విన్పిస్తున్నాయి. ఆ గొంతుక మా దొడ్డమ్మదనీ, ఆ మాటలు నా గురించేననీ తెలుసుకున్నాను. "ఏడాదిపాటు వాళ్ళింట్లో పిల్ల చేత నానా చాకిరీ చేయించుకుని, చివరకు పెళ్ళి సమయంలో దాని చేతిలో గాని, పెళ్ళికొడుకుకు గాని ఒక్క రూపాయి పెట్టలేదంటే నమ్ము" అని చెప్తోంది.

నేను గదిలోకి వెళ్ళగానే మొహం మాడ్చుకుంది. మా మేనత్తను పలకరించి, మా దొడ్డమ్మను కూడా పలకరించాను నాకు ఏదో సమాధానం చెప్పి అక్కడనుంచి వెళ్ళిపోయింది. తరువాత నేను మా మేనత్తను అడిగాను నామీద ఏమేమి పితూరీలు చెప్పిందని? దాని కావిడ నవ్వి "దాని తత్వమే అంతరా! బాంధవ్యంలో ఎంత చేసినా అంతేలే తృప్తనేది ఉండదు." అని తేల్చి పారేసింది. నేనూ మా కమలకామాటే చెప్పాను. పెళ్ళినించి వెళ్ళేక కానీ ఈసారి ఎవరైనా బంధువులొస్తే మట్టుకు మా కమల ముందే నాకు వార్నింగిస్తుంది. "ఇదిగో మీరు వాళ్ళ బాధ్యత మాత్రం నెత్తిమీద వేసుకోవద్దు. తరువాత బాధపడి లాభంలేదు". నేను నవ్వుకుంటూ, "నేనలాటి పని చెయ్యను. మీ ఆడవాళ్ళే, పొగడ్తలకు పొంగిపోయి ...." అంటూ, మాట సగంలోనే ముగిస్తాను ★